GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

Spot Speed NEWS

T MEDIA

న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ

రి.నెం. 100/2020

APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365

మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు, ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్

Please Subscribe : tmedia.net.in

సంపుటి : 6 | సంచిక : 37 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : అక్టోబర్-08-2024 | పేజీలు : 3

## 2026 మార్చి నాటికి నక్సలిజం అంతం

# ఆరు నెలల్లో... వామపక్ష ఉగ్రవాద రహిత దేశం

## ఆపరేషన్ కగార్ సక్సెస్

- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా

**టీ మీడియా, అక్టోబర్ 7, న్యూఢిల్లీ :**

వచ్చే ఆరు నెలల్లో భారత్ ను వామపక్ష ఉగ్రవాద రహిత దేశంగా మార్చేస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మరోసారి ఉద్ఘాటించారు. చత్తీస్‌గఢ్ అబుజ్ మడ్ దండకారణ్యంలో భారీ ఎన్‌కౌంటర్, 31 మంది కీలక మావోయిస్టుల మ ృతి ఘటన నేపథ్యంలో .. నక్సల్ ప్రభావిత రాష్ట్రాల సీఎంలు, హెూంమంత్రులు, ఉన్నత పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఒకరకంగా మావోయిస్టులే టార్గెట్?గా కేంద్ర ప్రభుత్వం తన చర్యల వేగాన్ని పెంచింది. ఈ స్థితిలో సోమవారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్?లో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర హెూంశాఖ సమీక్ష సమావేశమయ్యారు.ఈ సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్, ఆంధ్రప్రదేశ్ హెూంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ ద్వారకా తిరుమలరావు, చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ హాజరయ్యారు.






### 2026 మార్చి నాటికి నక్సలిజం అంతం

అర్బన్ నక్సల్ అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశానికి కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అధ్యక్షత వహించారు. ఈ భేటీలో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంలు, హెూం మంత్రులు, సీఎస్?లు, డీజీపీలు, కేంద్ర మంత్రులు, పలు కీలక శాఖల కార్యదర్శులు, కేంద్ర సాయుధ బలగాల, ఇంటెలిజెన్స్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. దేశంలో మావోయిస్టు సమస్యను లేకుండా చేయడమే ప్రస్తుత లక్ష్యమని ఇప్పటికే అమిత్ షా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తదుపరి కార్యాచరణ, రాష్ట్రాల భాగస్వామ్యంపై చర్చించారు.ఈ సమీక్ష సమావేశానికి ఒడిశా, పశ్చిమ బెంగాల్, బీహార్, ఝూర?ండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్?ఘడ్, కేరళ రాష్ట్రాల మంత్రులు, అధికారులు హాజరయ్యారు.మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివ ృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుతం ఉన్న భద్రత సమస్య నుంచి ఆయా ప్రాంతాలకు విముక్తి కల్పించడం, సమాచార వ్యవస్థను నెలకొల్పడం, ఆయా ప్రాంతాల్లో ఏకలవ్య పాఠశాల ఏర్పాటు వంటి కీలక అంశాలపై చర్చించారు.కేంద్రం చేపట్టే కార్యక్రమాల వివరాలను రాష్ట్రాలకు ఆయా శాఖల కేంద్ర మంత్రులు వివరించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ప్రస్తుతం చేపట్టిన ఆపరేషన్, సాయుధ బలగాల కార్యాచరణ, బలగాల మోహరింపు వివరాలను ఇంటిలిజెన్స్ అధికారులు అందించారు.మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలకు అభివ ృద్ధి సాయాన్ని అందిస్తున్న మరో ఐదు కేంద్ర శాఖల మంత్రులతో పాటు డిప్యూటీ నేషనల్ సెక్యూరిటీ అడ్వయిజర్, కేంద్ర, రాష్ట్రాల ఉన్నతాధికారులు, కేంద్ర సాయుధ బలగాలకు చెందిన సీనియర్ ఆఫీసర్లు కూడా ఈ సమావేశంలో పాల్గొననున్నారు ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాల్లో నక్సల్స్ ఏరివేత, తాజా పరిస్థితులు, అభివ ృద్ధి ఇతర అంశాలపై చర్చించారు

### ఆపరేషన్ కగార్ సక్సెస్

నక్సల్ ఏరివేత కార్యక్రమంలో భాగంగా ఆపరేషన్ కగార్ లో నక్సల్ ను ఏరివేత లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పనిచేస్తున్నాయని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. వివిధ అధికారుల మనో భావాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ రాష్ట్రాల డీజీపీలు మాట్లాడారు.వీరు తెలిపిన అంశాల ప్రకారం, . ముఖ్యంగా మారుమూల ప్రాంతాల అభివ ృద్ధికి నక్సల్ పెద్ద అడ్డుగోడగా నిలిచారు. అంతేకాదు ప్రభుత్వం గిరిజనులకు అందిస్తున్న పలు అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మావోలు అడ్డుకుంటున్నారనే వాదన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్నాయి. అంతేకాదు మారుమూల గిరిజన ప్రాంతాల్లోని యువకులను బలవంతంగా మావోయిస్టు పార్టీలో చేర్చుకుంటున్నారనే వాదన వినిపిస్తోంది .వారి దళంలో చేరకపోతే కుటుంబ సభ్యులను ఊచకోత కోస్తారనే భయంతో కొంత మంది గిరిజనులు, స్థానికులు బలవంతంగా మావోయిస్టు పార్టీలో చేరుతున్నారు. మరికొందరు స్వఛ్ఛందంగా మావో సిద్దాంతాలకు ఆకర్షితులై ఆ పార్టీలో చేరుతున్నట్టు సమాచారం. ఈ దిశలో గత పదేళ్లలో నక్సల్స్ ఏరివేతే లక్ష్యంగా ఎన్నో ఆపరేషన్లను కేంద్రం చేపట్టింది. అలాగే యువత, కొత్తవారు నక్సలిజం వైపు ఆకర్షితులు కాకుండా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అభివ ృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది.

### కొన ఊపిరిలో వామపక్ష ఉగ్రవాదం

ప్రస్తుతం వామపక్ష తీవ్రవాదం కొన ఊపిరితో ఉందని కేంద్ర హెూంశాఖ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. తాజా లెక్కలే ఇందుకు నిదర్శనమని తెలిపింది. గడిచిన 280 రోజుల్లో జరిగిన ఎన్ కౌంటర్లలో 202 మంది నక్సల్స్ మ ృతిచెందారని ప్రకటించింది. అలాగే ఈ ఏడాది 723 మంది మావోయిస్టులు లొంగిపోగా, 812 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించింది. ఇక 2010తో పోల్చితే మావోయిస్టులు చేపట్టిన హింసాత్మక ఘటనలు72 శాతం మేరకు తగ్గినట్టు గణాంకాలు చెబుతున్నాయి.హింస కారణంగా చనిపోయినవారి సంఖ్య కూడా 86 శాతం తగ్గిందని కేంద్రం తెలిపింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో 14,400 కి.మీ. పొడవైన రోడ్లతోపాటు 6,000 మొబైల్ టవర్లు నిర్మించినట్టు వివరించింది.ఉగ్రవాద రహిత దేశమే లక్ష్యంగా.. దేశంలోని ఉగ్రవాద ప్రభావిత రాష్ట్రాల్లో అభివ ృద్ధి, సంక్షేమం సమతూకంతో నడవాలి. సమాంతన ఉగ్రవాద పాలనపై దండెత్తాలి. అందుకు రవాణా. సమాచార వ్యవస్థల్ని బలోపేతం చేసుకోవాలి. ఇక్కడ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేయాలి. కేంద్ర బలగాలతో రాష్ట్ర పోలీసులూ జత కలవాలి. నిఘా వ్యవస్థను పటిష్ట పర్చుకోవాలి. చత్తీస్ గఢ్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమష్టిగా పని చేశాయి. దశాబ్దాలుగా తిష్టవేసిన మావోయిస్టుల ఏరివేతలో సతాలీతాలు సాధిస్తున్నాయి. గ్రామాల్లో పరిస్థితి మారింది. ప్రజలు ప్రజాస్వామ్యం వైపు మొగ్గు చూపుతున్నారు. ఎన్నికలు సక్రమంగా జరుగుతున్నాయి. త్వరలోనే మావోయిస్టుల రహిత రాష్ట్రంగా చత్తీస్ గడ్ అవతరేచబోతోందని, ఇందుకు ఏపీ, తెలంగాణ, ఒడిషా, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే సంపూర? సహకారం ఇచ్చాయని, మున్ముందు మరింత అప్రమత్తం కావాలని కేంద్ర మంత్రి అమిత్ షా కోరారు.

## 13,444 కోట్లు నష్టపోయిన ముకేశ్ అంబానీ

- 100 బిలియన్ల క్లబ్ నుంచి అదానీ ఔట్
- పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు
- యుద్ధ భయాల నేపథ్యంలో మార్కెట్ల పతనం
- రూ. 1700 కోట్లు నష్టపోయిన ఇన్వెస్టర్లు



**టీ మీడియా,అక్టోబర్ 7,న్యూ ఢిల్లీ :**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు భారత స్టాక్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. యుద్ధ భయాల నేపథ్యంలో గతేవారం స్టాక్‌మార్కెట్ ఒక్కసారిగా కుప్పకూలడంతో సెన్సెక్స్ 4000 పాయింట్లు పతనమైంది. దీంతో ఇన్వెస్టర్లు ఏకంగా రూ.1700 కోట్లు నష్టపోయారు. ఈ పతనం దేశంలోని ఇద్దరు టాప్ బిలయనీర్లు ముకేశ్ అంబానీ, గౌతం అదానీపైనా తీవ్ర ప్రభావం చూపింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్' ప్రకారం ఈ ఏడాది రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ రూ. 13,444 కోట్లకుపైగా నష్టపోయారు. అదే సమయంలో గౌతం అదానీ రూ. 7,915 కోట్లకుపైగా నష్టాన్ని చవిచూశారు. ఈ పతనంతో ముకేశ్ అంబానీ నికర విలువ 162 బిలియన్ డాలర్ల నుంచి 105 బిలియన్ డాలర్లకు పడిపోయింది. అయినప్పటికీ ప్రపంచంలోని అత్యంత సంపన్న వ్యక్తుల్లో 14వ స్థానంలో ఉన్నారు. మరోవైపు గౌతం అదానీ నికర విలువ 94.2 బిలియన్ డాలర్ల కు పడిపోవడంతో ఈ జాబితాలో 18 స్థానానికి దిగజారారు. దీంతో 100 బిలియన్ల క్లబ్ నుంచి ఆయన బయటకు వచ్చారు.

## మాల్దీవుల అధ్యక్షుడు ముయిజుతో భేటీ

- ప్రధాని మోదీ కీలక ప్రకటన

**టీ మీడియా,అక్టోబర్ 7,న్యూ ఢిల్లీ :**



మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు భారత పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలోనే మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరుదేశాల మధ్య ద్వైపాక్షి చర్చలు జరిగాయి. హైదరాబాద్ హౌస్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాల్దీవుల్లోని హనిమధూ అంతర్జాతీయ విమానాశ్రయం రన్‌వేను ప్రధాని నరేంద్ర మోదీ , మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. అదే సమయంలో రూపే కార్డు ద్వారా చెల్లింపు మాల్దీవులలో ప్రారంభించారు. ప్రధాని నరేంద్ర మోదీ, మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు తొలిసారిగా ఇలాంటి లావాదేవీలకు శ్రీకారం చుట్టారు.భారత్, మాల్దీవుల మధ్య సంబంధాలు శతాబ్దాల నాటివి అని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశం మాల్దీవులకు అత్యంత సన్నిహిత పొరుగు, సన్నిహిత మిత్రుడు అన్నారు. నైబర్‌హుడ్ ఫస్ట్ పాలసీ, సాగర్ విజన్‌లో మాల్దీవులకు ముఖ్యమైన స్థానం ఉంది అని ప్రధాని మోదీ అన్నారు. రక్షణ, భద్రతా సహకారానికి సంబంధించిన వివిధ అంశాలను వివరంగా చర్చించామని మోదీ తెలిపారు. ఏకథా హార్బర్ ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో స్థిరత్వం, శ్రేయస్సు కోసం రెండు దేశాలు కలిసి పని చేస్తాం. కొలంబోలో వ్యవస్థాపక సభ్యులుగా సెక్యూరిటీ కాన్‌క్లేవ్‌లో మాల్దీవులు చేరడానికి స్వాగతం పలుకుతున్నట్లు ప్రదాని మోదీ తెలిపారు.

## ఒక్కొక్కరికి రూ.లక్ష 90 వేలు

- చెక్కులు పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం
- సింగరేణికి కార్మికులకు బోనస్

**టీ మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్:**



2023-24 సంవత్సరానికి సింగరేణికి కార్మికులకు ప్రకటించిన బోనస్‌ను ప్రభుత్వం అందజేసింది. ప్రజాభవన్ వేదికగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. చెక్కును అందజేశారు. ఈ ఏడాదిలో సింగరేణికి 2412 కోట్లు రాగా.. అందులో 796 కోట్లను దసరా కానుకగా ప్రభుత్వం అందించింది. ఒక్కో కార్మికుడికి లక్ష 90 వేల రూపాయల బోనస్ ఇచ్చింది. సింగరేణి చరిత్రలోనే అత్యధిక బోనస్ ప్రకటించిన ప్రభుత్వం ఇదేనని భట్టి ప్రకటించారు. గతేడాదితో పోలిస్తే ఒక్కో కార్మికుడికి 20వేలు అదనంగా బోనస్ ఇచ్చామని ప్రభుత్వం ప్రకటించింది.

### కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5వేలు

1998- 99 నుంచి సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా పంచే ఆనవాయితీ కొనసాగుతోంది. మొదట్లో పది శాతం వాటాను బోనస్‌గా ఇచ్చింది. గతేడాది 32శాతం బోనస్‌ను అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రభుత్వం మరో శాతం పెంచుతూ 33శాతాన్ని బోనస్ ఇస్తోంది. అంతే కాకుండా సింగరేణి చరిత్రలోనే మొదటిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా బోనస్ ప్రకటించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర?యంతో సంస్థలో ఉన్న 30వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి 5వేల చొప్పున ప్రయోజనం చేకూరింది.గత ప్రభుత్వం లాభాలని దాచి అరకొర బోనస్‌లు ఇచ్చేది.. కానీ తమ ప్రభుత్వం అలా చేయడం లేదన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. లెక్కలన్నీ కార్మికుల ముందు ఉంచి.. బోనస్ ఇచ్చామన్నారు. సింగరేణిని కాపాడాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లడమ తమ లక్ష్యమన్నారు డిప్యూటీ సీఎం భట్టి.కార్మికుల సంక్షేమమే తమకు ముఖ్యమన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కూడా మెరుగైన వేతనం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్మికులందరినీ సమానంగా చూడాలన్నారు. అంతే కాకుండా పండగకి ఒక రోజు ముందు.. అంటే ఈ నెల 11న ప్రతి సింగరేణి బొగ్గు బావి దగ్గర కార్మికులకు విందు ఏర్పాటు చేసి కార్మికులతో చర్చించి సింగరేణి భవిష్యత్తుపై ప్రణాళిక రూపొందించాలని భట్టి సూచించారు.

## బెంగళూరుకు పొంచి వున్న నీటి సంక్షోభం

**టీ మీడియా, అక్టోబర్ 7,బెంగళూరు :**



భవిష్యత్తులో అసలు నీరే దొరకని స్థితికి (జీరో వాటర్ డేస్) చేరుకోనుందని పలువురు నీటి సంరక్షకులు హెచ్చరిస్తున్నారు. బెంగళూరులో నీటి సంక్షోభం తీవ్రమౌతోందని, భవిష్యత్తులో జీరో వాటర్ డేస్ ముప్పు పొంచి వుందని పేర్కొన్నారు. "కమ్యూనిటైజేషన్" (బ ృందం)గా ఏర్పడటం లేదా సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా నీటి సంరక్షణకు కమ్యూనిటీ చొరవ చూపాల్సి వుందని సొసైటీ ఫర్ కమ్యూనిటీ హెల్త్ అవేర్‌నెస్ రీసెర్చ్ అండ్ యాక్షన్ (ఎస్ఒసిహెచ్ఎఆర్ఎ) సెక్రటరీ ప్రఫుల్లా సాలిగ్రామ్ వాదించారు. ఈ విధానం బెంగళూరు నీటి సమస్యను పరిష్కరించగలదని ఆమె అభిప్రాయపడ్డారు.మనకు 200, 300 ఏళ్ల క్రితం 400దాకా సరస్సులు ఉండేవి. తగిన పర్యవేక్షణ లేకపోవడంతో అవి అద ృశ్యమయ్యాయి. అదే సమయంలో బాహ్య నీటివనరులపై మనం ఆధారపడటం విపరీతంగా పెరిగింది. మా సంస్థ తరపున నిరుపేదలకు అత్యవసరమైన ఆరోగ్య అవసరాలను అందించేందుకు యత్నిస్తాం. దీనికోసం తాము మాయాబజార్, అంజనాపురాకు చెందిన వారిని కమ్యూనిటీగా చేస్తున్నాం. నివాసితులు, సంక్షేమ సంఘాల సభ్యులు కమ్యూనిటైజేషన్%ా% బెంగళూరు నీటి సంక్షోభాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది" అని అన్నారు.నీటి సంరక్షణకు కమ్యూనిటైజేషన్ చాలా కీలకమని హెన్నూర్ టాస్కర్స్ గ్రూప్ సభ్యుడు కె సుబ్రమణియన్, వెల్ ల్యాబ్స్ డైరెక్టర్ వీణా శ్రీనివాసన్‌లు పేర్కొన్నారు. నీటి వ ృధాను అరికట్టాల్సిందిగా పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతున్నామని, పౌరులు తమ వంతు క ృషి అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వం కూడా తమ వంతు మద్దతు ప్రకటించాలని అన్నారు.

## అధికారిక ఉత్సవంగా బతుకమ్మ


- గుర్తించిన అమెరికా ..

**టి మీడియా, అక్టోబర్ 7,హైదరాబాద్ :**

తెలంగాణ సాంస ృతిక వైభవాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగ ఖ్యాతి ఖండాంతరాలను దాటింది. తాజాగా అమెరికాలోని పలు రాష్ట్రాలు బతుకమ్మ పండుగకు అధికారిక గుర్తింపునిచ్చాయి. ఇప్పటికే పలు దేశాల్లో తెలంగాణ ఆడపడుచులు అంగరంగ వైభవంగా బతుకమ్మ ఆడుతున్న విషయం విధితమే. ప్రస్తుతం ప్రతిష్టాత్మక వైట్ హౌజ్, ఆస్ట్రేలియా ఒపేరా హౌజ్, లండన్ బ్రిడ్జ్, ఐపిల్ టవర్ తదితర చోట్ల వేడుకగా బతుకమ్మ పండుగ నిర్వహిస్తున్నారు.

తాజాగా అమెరికా రాష్ట్రాలైన నార్త్ కరోలినా, జార్జియా, చార్లెట్టే రాలేహ్, వర్జీనియా రాష్ట్రాలు బతుకమ్మ పండుగను అధికారికంగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేశాయి. ఆయా రాష్ట్రాల గవర్నర్లు ఈ వారాన్ని బతుకమ్మ పండగ, తెలంగాణ హెరిటేజ్ వీక్‌గా ప్రకటించారు. బతుకమ్మ వైభవాన్ని, ప్రజలను కలుపుతూ వారి మధ్య పెంపొందిస్తున్న సుహ ృదాపే వాతావరణాన్ని వారు కొనియాడారు. గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్, పలు ఇతర సంఘాలు, ప్రవాస

మిగతా 3లో..



BY THE GOVERNOR OF THE STATE OF GEORGIA

A COMMENDATION

WHEREAS: The Telangana State of India has long been the home for diverse languages and cultures. It stands as a bedrock of India's pluralism and inclusiveness. The history of the Telangana State is almost 5,000 years old and demonstrates many of India's arts, cultures, traditions, and religions; and

WHEREAS: The contribution of the Telugu language speaking community towards the vibrancy and vitality of the State of Georgia has become significant throughout its various organizations and events. The Georgia Telugu speaking community from Telangana State of India has enriched Georgia's cultural diversity. In addition, they are a key participant in Georgia's progress in the fields of medicine, engineering, politics, legal, culture and tradition, and community welfare; and

WHEREAS: Bathukamma Panduga, or The Festival of Life, is a 9-day floral festival of Telangana, which occurs from October 15th to October 23rd, 2023. The festival is a celebration of the inherent relationship human beings share with the vital elements of Earth and Water. The festival is filled with seasonal flowers on street corners, womenfolk dancing with joy and gaiety, and family reunions; and

WHEREAS: During the 3rd week of October 2023, the Georgia Telugu language speaking community of Telangana State of India from across the State of Georgia and across our great nation will collectively celebrate "Bathukamma Panduga"; now

THEREFORE: I, BRIAN P. KEMP, Governor of the State of Georgia, do hereby commend

BATHUKAMMA, A FLOWER FESTIVAL AND TELENGANA HERITAGE WEEK

In witness thereof, I have hereunto set my hand and caused the Seal of the Executive Department to be affixed this 20th day of October in the year of our Lord, Two Thousand and Twenty-Three.

GOVERNOR

CHIEF OF STAFF

# ఉత్సవాలకు ముస్తాబైన ఏడుపాయలు

- **మహాశక్తి అవతారంగా అమ్మవారు**

**టీ మీడియా,అక్టోబర్ 7,ఏడుపాయల :**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గ ఆలయం శరన్నవరాత్రి ఉత్సవాలకు సిద్ధం అవుతుంది. ఇక్కడ దుర్గాదేవి అమ్మవారు మహాశక్తి అవతారంగా దర్శనం ఇస్తారు. అక్టోబర్ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఏడుపాయల వనదుర్గమాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు మొదలైయ్యాయి. ఏడుపాయలు ఇది ఒక ప్రసిద్ధ పుణ్యక్షేత్రం..ఈ క్షేత్రం మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని నాగ్‌సాన్‌పల్లి వద్ద అడవిలో ఉంది.ద్వాపర యుగాంతంలో పరీక్షిత్తు మహారాజు సర్పరాజు పాము కాటుకు గురై ప్రాణాలు కోల్పోతాడు. రాజు కొడుకు జనమేజయుడు తండ్రి మరణానికి కారణమైన సర్ప సంతతిని సమూలంగా అంతమొందించాలని సర్పయాగం తలపెట్టాడు. యజ్ఞ గుండాలు నిర్మింపజేసి జమదగ్ని, అత్రి, కశ్యపి, విశ్వామిత్ర, వశిష్ట గౌతమి, భరద్వాజ వంటి సప్త రుషులతో ఈ యాగం నిర్వహిస్తాడు. యజ్ఞ ఫలితంగా సర్పాలన్నీ వచ్చి అగ్నికి ఆహుతవుతుండటంతో సర్పజాతి అంతమవుతుందనే ఆందోళనతో నాగులతల్లి దేవుళ్లకు వేడుకుంది. నాగులకు పుణ్యలోక గతులు ప్రాప్తించేందుకు గరుత్మంతుడు పాతాళంలోని భోగవతీ నదిని తీసుకుని వస్తాడు. యజ్ఞస్థలికి రాగానే భోగవతీ నది ఏడుపాయలుగా చీలి ప్రవహించిందని ఇక్కడి ప్రజలు చెప్పుకుంటారు.ఏడుగురు రుషులతో యజ్ఞం చేయడం.. గంగాదేవి ఏడుపాయలుగా చీలి ప్రవహించడం వల్ల ఏడుపాయల దుర్గామాత అని పేరు వచ్చింది. ఇక్కడ శివరాత్రికి మూడు రోజుల పాటు ఘనంగా జాతర జరుగుతుంది .ఇక దసరా పండుగకు తొమ్మిది రోజుల పాటు ఏడుపాయల వనదుర్గ మాత ఆలయంలో భక్తులకు దర్శనమిస్తుంది. వనదుర్గ భవాని మాత దసరా నవరాత్రి ఉత్సవాల్లో మొదటి రోజు శ్రీశైలపుత్రి (బాలా త్రిపుర సుందరి) అవతారంలో, రెండో రోజు బ్రహ్మచారిని (గాయత్రీ దేవి)గా, మూడో రోజు చంద్ర గంట (అన్నపూర?) అవతారంలో, నాలుగో రోజు కూష్మాండ (వనదుర్గా), ఐదో రోజు కనక దుర్గాదేవి స్కంద మాత (మహాలక్ష్మి) అవతారంలో, ఆరో రోజు షష్టి కాత్యాయని (సరస్వతిదేవి)గా, ఏడో రోజు కాల రాత్రి (దుర్గాదేవి)గా, ఎనిమిదవ రోజు మహా గౌరీ సిద్ధి రాత్రి (మహిషాసురా మర్దిని) అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.ఇక తొమ్మిదవ రోజు నవమి, దశమి (విజయదశమి) రాజరాజేశ్వరీదేవీగా ఏడుపాయల వనదుర్గ దేవి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. కాగా సింగూర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో, అమ్మవారి ఆలయం ముందు నుంచి వరద నీరు ఉద ృతంగా ప్రవహిస్తోంది. దీంతో ప్రస్తుతానికి రాజగోపురంలోనే అమ్మవారికి పూజలు జరుగుతున్నాయి.



## కెనడాలో వెయిటర్ ఉద్యోగాలు

- **వేల మంది భారతీయుల క్యూ**

**టి మీడియా, అక్టోబర్ 7,న్యూఢిల్లీ:**

మెరిసేదంతా బంగారం కాదని మరోమారు రుజువైంది. విదేశాలకు వెళ్తున్న మనవాళ్లంతా సుఖపడిపోతున్నారని, రాజభోగాలు అనుభవిస్తున్నారని అనుకుంటే అంతకంటే మూర?త్వం మరోటి ఉండదని తాజాగా రుజువైంది. కెనడాలోని బ్రాంప్టన్‌లో ఉన్న తందూరి ఫ్లేమ్ రెస్టారెంట్‌లో వెయిటర్, సర్వర్ ఉద్యోగాలకు 3 వేల మంది భారతీయ విద్యార్థులు క్యూ కట్టడం అక్కడి దారుణ పరిస్థితులను కండ్లకు కడుతున్నది. కిలోమీటరు పొడవున్న లైనులో ఉద్యోగార్థులు నిలబడి ఉన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.మేఘ్ అప్‌డేట్స్' ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన ఈ వీడియో.. కెనడాలో చదువు, ఉద్యోగాలు కోరుకునే యువతకు ఈ వీడియో కనువిప్పు కలిగిస్తుందన్న చర్చ మొదలైంది. కొత్తగా ప్రారంభించబోయే రెస్టారెంట్ వెయిటర్, సర్వెంట్ జాబ్స్‌కు వేసిన అడ్వైర్టైజ్‌మెంట్‌కు వచ్చిన రెస్పాన్స్ ఇదని అందులో పేర్కొన్నారు. ఎన్నో కలలతో కెనడాకు వెళ్లే భారతీయ విద్యార్థులు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని ఈ వీడియో నొక్కి చెప్తున్నది. మాంద్యం తరుముకొస్తున్న వేళ విదేశాలకు వెళ్లకపోవడమే బెటరని కొందరు సలహా ఇస్తున్నారు.

## సీఎం, ప్రతిపక్ష నేత మధ్య వాగ్వాదం..

- **కేరళ అసెంబ్లీ వాయిదా**


**టి మీడియా, అక్టోబర్ 7,తిరువనంతపురం:**



కేరళ అసెంబ్లీలో ఇవాళ సీఎం పినరయి విజయన్, ప్రతిపక్ష నేత వీడీ సతీషన్ మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటుచేసుకున్నది. దీంతో సభను సోమవారం వాయిదా వేశారు. సీఎం విజయన్‌కు వ్యతిరేకంగా యూడీఎఫ్ సభ్యులు ఇవాళ స్పీకర్ ఏఎన్ శంషీర్ పోడియంను చట్టుముట్టారు. ఓ బ్యానర్‌తో ప్రదర్శన నిర్వహించారు. స్పీకర్ ముఖం కనబడకుండా బ్యానర్లను పట్టుకున్నారు. ఆ సమయంలో విపక్ష నేతల చర్యలను ఖండిస్తూ సీఎం విజయన్ ప్రసంగించారు. విపక్ష నేతలు నినాదాలు చేయడంతో స్పీకర్ సభను వాయిదామలప్పురం గోల్డ్, హవాలా లింకులపై ఇటీవల సీఎం విజయన్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఖండించింది. అయితే ఆ వివాదాస్పద వ్యాఖ్యలపై చర్చించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. కానీ స్టార్ ప్రశ్నలను నాన్ స్టార్‌గా మార్చారని, దీని పట్ల విపక్ష నేత సతీషన్ అసహనం వ్యక్తం చేశారు. ఇవాళ ఉదయం క్వశ్చన్ అవర్‌ను రద్దు చేశారు. ఆ తర్వాత జీరో అవర్ సమయంలో విపక్ష సభ్యులు గందరగోళం స ృష్టించారు. సీఎం విజయన్ అవినీతిపరుడు అని విపక్ష నేత ఆరోపించారు. ఆ సమయంలో విపక్ష నేత సతీషన్‌పై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకీ అసెంబ్లీలో అసలైన విపక్ష నేత ఎవరు అని ప్రశ్నించారు. కేరళ అసెంబ్లీ చరిత్రలోనే అపరిపక్వ, నాణత్య లేని విపక్ష నేత సతీషన్ అంటూ సీఎం విమర్శించారు.

## అమ్మవారిని దర్శించుకున్న మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్

**టీ మీడియా, అక్టోబర్ 7, వనపర్తి బ్యూరో :**



పెబ్బేరు పట్టణ కేంద్రంలో నవరాత్రులలో భాగంగా శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి అమ్మ దేవాలయం వద్ద తొగుట వీర క్షత్రియ సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకోవడం జరిగింది. మార్కెట్ యార్డ్ చైర్మన్ , వైస్ చైర్మన్ ఈ సందర్భంగా తొగుట వీర క్షత్రియ సంఘం వారు ప్రమోదిని పాండేశ్వరి రెడ్డి పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ ని , ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ని సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని యుగంధర్ రెడ్డి, మిద్దె శ్రీకాంత్, తొగుట వీర క్షత్రియ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ సీట్ సాధించిన విద్యార్థికి సన్మానం

**టీ మీడియా, అక్టోబర్ 7, వనపర్తి బ్యూరో :**



వనపర్తి మండలం దత్తాయిపల్లి గ్రామానికి చెందిన కావలి వెంకటయ్య, కావలి పద్మ దంపతుల పుత్రిక కావలి వసంతకు 2024 సంవత్సరానికి గాను నీట్ లో 443 మంచి మార్కులు సాధించి ప్రతిమ మెడికల్ కాలేజ్ వరంగల్ నందు సీటు సాధించినందుకు గాను సోమవారం వారి నివాసంలో కావలి వసంతను వాల్మీకి సంఘం నాయకులు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యుత్తమ వైద్య విద్య సీట్‌ను పట్టుదలతో సీటు సంపాదించడం బాగా చదివి పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలని ఆకాంక్షిస్తూ దత్తయ్యపల్లి గ్రామానికి ఎంతో గర్వకారణమని కావలి వసంత ను చూసి వాల్మీకి బోయల యువత ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులు మరింత ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో.వాల్మీకి నాయకులు ఉమ్మల్ల రాములు, మాజీ సర్పంచ్ దేవేందర్ నాయుడు, అంజి, బుద్దన్న, వాల్మీకి మండ్ల దేవన్న నాయుడు, గొంది నాగార్జున, రఘు నాయడు, బోలెమని నర్సింహా, అంగడి నారాయణ, కావలి రాకేష్ నాయుడు , తైనం సురేందర్, తదితరులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## వీధుల్లోకి వాలంటీర్లు

- **కలెక్టర్కు వినతి**


**టీ మీడియా, అక్టోబర్ 7, నంద్యాల:**



నంద్యాల జిల్లాలోని వాలంటీర్లను వెంటనే వీధుల్లోకి తీసుకోవాలని వారి సమస్యలు పరిష్కరించాలంటూ, రాష్ట్ర వాలంటీర్ యూనియన్ అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు పి.హరిక ృష? ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వాలంటీర్ల వారి సమస్యల్ని కలెక్టర్ ద ృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర అధ్యక్షులు హుమయున్ భాష ఆదేశాల మేరకు బలవంతంగా రాజీనామా చేయించిన వాలంటీర్లను వెంటనే వీధుల్లోకి తీసుకోవాలని, వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్లో ఉన్న బకాయిలు వేతనాలు చెల్లించాలన్నారు. రూ.10 వేలు వేతనం చెల్లించి,ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, నంద్యాల జిల్లాలోని వాలంటీర్లు అందరూ శాంతియుతంగా నిరసనగా వెళ్లి, కలెక్టర్ కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లాలోని వాలంటీర్లు పాల్గొన్నారు.

## మహానంది పుణ్యక్షేత్రానికి రూ. లక్షలు విరాళం

**టీ మీడియా, అక్టోబర్ 7, మహానంది:**



మహానంది పుణ్యక్షేత్రానికి లక్ష రూపాయలు విరాళంగా భక్తుడు అందజేశారు. సోమవారం నంద్యాల రావుస్ విద్యా సంస్థల అధినేత ఏ ఎమ్వి. అప్పారావు మహానంది దేవస్థానం అభివ ృద్ధి పనుల కొరకు రూ.లక్ష రూపాయలు విరాళంగా ఆలయ ఏఈవో మధుకి భక్తితో అందజేశారు. విరాళంగా అందజేసిన దాతను అభినందించి, శేషవస్త్రంతో సత్కరించి, బాండు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## నేడే ప్రెస్ క్లబ్ ఐడి కార్డుల పంపిణీ

- **ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**టీ మీడియా, అక్టోబర్ 7, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని మహిళల డిగ్రీ కళాశాల దగ్గర ఉన్న ఎంవైఎస్ మినీ ఫంక్షన్ లో జర్నలిస్టు మిత్రులకు ఐడీ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుంది. కొన్ని కారణాల వలన ఐడీ కార్డుల పంపిణీ చేయడంలో అలస్యం జరిగినందుకు చింతిస్తున్నాం. మన ప్రెస్ క్లబ్ లో 70 మంది వరకు ఉన్నారు. కానీ, కొందరు ఫోటోలు ఇవ్వడంలో జాప్యం చేశారు కాబట్టి రెండవ విడతలో మిగతా వారికి ఐడి కార్డులు పంపిణీ చేయడం జరుగుతుంది. మంగళవారం రోజు ఉదయం 10:30 గంటలకు మొత్తం 55 ఐడీ కార్డులు జర్నలిస్టు సోదరులకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీదుగా జర్నలిస్టుల ఐడీ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని, మొదటి సారిగా జర్నలిస్టులకు ఐడీ కార్డులు ప్రెస్ క్లబ్ తరుపున ఇవ్వడం ఇదే ప్రపథం. ఇందులో చిన్న, పెద్ద పేపర్లని, ఎలక్ట్రానిక్ లో పెద్ద ఛానల్స్ లనీ,యూట్యూబ్ ఛానల్స్ అనే భేదభావం లేదని తెలియజేస్తున్నాం.ఈ ప్రెస్ క్లబ్ లో అందరు సమానులే అని అందరి ఆలోచనలను, భావాలను పంచుకునే స్వేఛ ఉందని అందు కోసం జర్నలిస్టు సోదరులందరు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం లో భాగస్వాములు కావాలని మనసూర్తిగా ప్రెస్ క్లబ్ తరుపున స్వాగతం పలుకుచున్నాం. ప్రెస్ క్లబ్ సభ్యులే కాకుండా మిగతా జర్నలిస్టు మిత్రులందరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు కోరారు.

## ధ్వజ స్థంభం ప్రతిష్టలో మాజీ మంత్రి

**టీ మీడియా, అక్టోబర్ 7,వనపర్తి బ్యూరో :**



లక్ష్మీదేవమ్మపల్లి గ్రామములో అంగరంగ వైభవంగా ధ్వజ స్థంభం ప్రతిష్ట ఘనంగా జరిగింది.ఇట్టి ఉత్సవాలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని వీర ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్తులు నిరంజన్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల భక్తిప్రపత్తులతో పాటు ప్రజలలో ఐకమత్యం పెరుగుతుందని అన్నారు.లక్ష్మీదేవిపల్లి పై ప్రత్యేక ద ృష్టి పెట్టి నూతన గ్రామ పంచాయితీ చేశామని అన్నారు. ఐకమత్యంతో అభివ ృద్ధి చేసుకోవాలని అన్నారు.నిరంజన్ రెడ్డి వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, మాజీ ఎం.పి.పి సంధ్య తిరుపతయ్య,బి.బాలరాజు, మతీన్, చంద్రశేఖర్, మన్యనాయక్, గ్రామ పార్టీ నాయకులు చంద్రశేఖర్,యాదగిరి,శ్రీశైలం,లక్ష్మినారాయణ,శంకర్ పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి

**టీ మీడియా, అక్టోబర్ 7, వనపర్తి బ్యూరో :**



అడ్డాకల్ మండల కేంద్రము బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి తండ్రి సత్యనారాయణ రెడ్డి ఇటీవల మరణించారు.అదేవిధంగా రైతు సమితి నాయకులు తిరుపతి రెడ్డి, తల్లి ఇటీవల మరణించారు.విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి ఇరు కుటుంబాల సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ధైర్యంగా ఉండాలి అని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.నిరంజన్ రెడ్డి వెంట మాజీ జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి,రంగన్న గౌడ్, జితేందర్ రెడ్డి,వేణు తదితరులు ఉన్నారు. ప్రముఖ సంఘసేవకులు,శ్రమశక్తి అవార్డు గ్రహీత ఎస్.ఆర్. ప్రేమయ్య ఇటీవల గుండే పోటుతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి ప్రేమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.నిరంజన్ రెడ్డి వెంట వామన్ గౌడ్, చెన్నకేశవ రెడ్డి ఉన్నారు.

# ఇంటింటికి సంక్షేమ పథకాలు

- **ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**టీ మీడియా, అక్టోబర్ 7, వనపర్తి బ్యూరో :**



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో ఏర్పాటుచేసిన మహాలక్ష్మి పథకం రాయితీ సిలిండర్ల ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించిందని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివ ృద్ధి పదంలో నడిపించేందుకు కావలసిన చర్యలు చేపడుతూనే ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలను అందజేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్,రాయితీ సిలిండర్ల పంపిణీ, పది లక్షల ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ లను అమలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండగా నిలబడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆడపడుచుల అభివ ృద్ధిని ధ్యేయంగా భావించిన రేవంత్ రెడ్డి సర్కార్ మహిళా సంఘాల బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు.పాఠశాల విద్యార్థుల దుస్తుల తయారీ పావలా వడ్డీ రుణాలు, ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం, రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసే ఆర్టీసీ బస్సులలో సైతం మహిళలను భాగస్వామ్యం చేస్తుందని, ఐదేళ్లలో కోటి మంది మహిళలు కోటీశ్వరులుగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణబద్ధంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.దసరా నుంచి ప్రతి అన్నదాత అకౌంట్లో రైతు భరోసా డబ్బులను ప్రభుత్వం జమ చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.గ్రామాల్లోని ప్రతి సొంత ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు చేస్తామని ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే తయారు చేసి ఉంచామని ఎమ్మెల్యే తెలిపారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ప్రతి ఒక్కరిని గెలిపించి తనకు అండగా నిలవాలని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మనిషి ప్రజాప్రతినిధుడిగా ఎన్నికైతే అభివ ృద్ధికి ఎలాంటి ఆటంకాలు ఉండకుండా నిరాటంకంగా కొనసాగుతుందని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు పెద్దమందడి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, వెల్టూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బాలచంద్రయ్య, పెద్దమందడి అడ్డాకుల మండలాల అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హర్యానాలో గెలుస్తామని బిజెపి కలలు కంటోంది

- **సిపిఐ(ఎం)నేత హన్నన్‌మొల్లా**

**టీ మీడియా, అక్టోబర్ 7, న్యూఢిల్లీ :**



హర్యానా ఎన్నికల్లో గెలుస్తామని బిజెపి కలలు కంటోందని సిపిఐ(ఎం)నేత హన్నన్‌మొల్లా అన్నారు. ఈ ఎన్నికల్లో ఇండియా బ్లాక్ విజయం సాధిస్తుందని ఎగ్జిట్ పోల్స్ ఇప్పటికే చెప్పాయి. కానీ ఎగ్జిట్ పోల్స్ అనంతరం కూడా బిజెపి హర్యానాలో వరుసగా మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని చెప్పుకోవడం హాస్యాస్పదమని హన్నన్ మొల్లా అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'కలలు కనే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. ఇప్పుడు బిజెపి కూడా అదే పనిచేస్తోంది. హర్యానాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని బిజెపి కలలు కంటోంది. రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వకపోవడం, వారి డిమాండ్‌లను అంగీకరించకపోవడం వంటి సమస్యలు హర్యానా రైతులను తీవ్ర ఆందోళనలకు గురిచేశాయి. రైతుల్లో వెల్లువెత్తిన నిరసనలను దేశమంతా చూసింది. అందుకే హర్యానా రైతుల్లో బిజెపి పట్ల వ్యతిరేకత నెలకొంది. అక్టోబర్ 8న వెలువడే ఎన్నికల ఫలితాలు%ూ% ఇండియా బ్లాక్‌కు అనుకూలంగా, బిజెపికి వ్యతిరేకంగా ఉంటాయి' అని ఆయన అన్నారు. రైతు నేత రాకేష్ తికాయత్ మాట్లాడుతూ%ూ% 'బిజెపి ప్రభుత్వం రైతులపై లాఠీ ప్రయోగించింది. ఆ ప్రభుత్వం ఇకపై అధికారంలో కొనసాగదు. ఇలాంటి దుర్మార్గపు చర్యలు ఎన్ని చేసినా.. పోలీసులపై రైతులు లాఠీఛార్జీ చేయరు. కానీ బిజెపి ప్రభుత్వం చేసిన పనులను గుర్తుంచుకుని ఎన్నికల్లో ప్రతీకారం తీర్చుకుంటారు. ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది' అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 50-58, బిజెపి 20-28, ఇతర పార్టీలు 10-16 సీట్లలో గెలుస్తాయని ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి.

## బడుగుల బాంధవుడు ఎస్ ఆర్ శంకరన్

**టీ మీడియా, అక్టోబర్ 7, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలో గల ప్రజా వైద్యశాల దగ్గర గల నేడు ఎస్.ఆర్.శంకరన్ పార్క్ లో నెలకొల్పిన ఎస్ ఆర్ శంకరన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగాను 14 వ వర్ధంతిని మహనీయుల సూర్తీ వేదిక ఆధ్వర్యంలో జరిగిన సభలో వివిధ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, పార్టీల మేధావులు ఘనమైన నివాళులు అర్పించారు. సూర్తీ వేదిక రాష్ట్ర చైర్మన్ రాజారాం ప్రకాష్,ప్రజా డాక్టర్ మురళీధర్మాట్లాడుతూ విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని అందుకోసం ఈ ప్రాంతంలో ఉండే దళిత బడుగు బలహీన గిరిజన ఆదివాసి విద్యార్థులు చదువుకోవాలని అప్పుడే ఎస్.ఆర్.శంకరన్ కి మహనీయునికి ఘనమైన నివాళులు అర్పించిన వాళ్లమవుతాం అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నసంఘాల పార్టీల ప్రతినిధులు, వనపర్తి పండిత సంఘం అధ్యక్షుడు కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి పాల్గొని నిరాడంబర కలెక్టర్ ఎస్.ఆర్.శంకరన్గురించి మాట్లాడారు. కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ,గంధం నాగరాజు ,మండ్ల దేవన్న నాయుడు, కావలి బాలస్వామి నాయుడు ,బాలేమియా, పానుగంటి యోసోఫ్,ప్రేమ్ నాథ్ రెడ్డి బిఆర్ఎస్ నాయకుడు, రమేష్,శశిభూషణ్, గొర్లరాజుసత్తార్, విద్యార్థి నాయకులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఢిల్లీ నుండి పంజాబ్‌ను చేరిన ఈడి దాడులు

**టి మీడియా, అక్టోబర్ 7,చండీగఢ్ :**



ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) దాడులు ఢిల్లీ నుండి పంజాబ్‌ను చేరాయి. ఆప్ ఎంపి సంజీవ్ అరోరా నివాసంలో సోమవారం ఈడి సోదాలు జరిపింది. భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ సోదాలు జరిపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. గురుగ్రామ్‌లోని ఎంపి నివాసంతో పాటు లుథియానాలోని మరికొందరి నివాసాలలోనూ సోదాలు జరిపినట్లు వెల్లడించాయి.ఈడి దాడులను ఆప్ నేత, ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా దుయ్యబట్టారు. ఈ దాడులు తమ పార్టీని విచ్ఛిన్నం చేసే యత్నమని ఎక్స్‌లో పేర్కొన్నారు. దాడులకు ఆప్ నేతలు భయపడరని, అమ్ముడుపోరని అన్నారు. ఆప్‌ను విఛిన్నం చేయలేరని అన్నారు.

## అత్యాచార నిందితుడిపై మూకదాడి

**టి మీడియా, అక్టోబర్ 7,మిడ్నాపూర్:**



పశ్చిమ బెంగాల్‌లోని మిడ్నాపూర్‌లో అత్యాచార నిందితుడిపై కొందరు మూకదాడి చేసి హత్య చేసిన ఘటన పశ్చిమ బెంగాల్‌లో జరిగింది. ఆదివారంన బాధితురాలు పొలాల్లో ఆవులు, మేకలను మేపడానికి వెళ్లిన సమయంలో అత్యాచార ఘటన జరిగిందని మ ృతురాలి కుటుంబీకులు చెబుతున్నారు. పొలాల నుంచి ఆమెను కొందరు ఎత్తుకెళ్లారని, ఆ తర్వాత మహిళ వివస్త్రగా కనిపించిందని, ఆమెకు విషం ఇచ్చారని వారు ఆరోపిస్తున్నారు. బాధితురాలిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆమె మ ృతి చెందింది. ఈ ఘటన అనంతరం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామస్తులు నిందితుని ఇంటిపై దాడి చేసి, అతడిని బయటకు తీసుకుచ్చి మూకదాడి చేశారు. మహిళలు, పురుషులు నిందితునిపై వెదురుకర్రలతో దాడి చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకునేలోపే నిందితుడిని స్థానికులు చావబాదారు. పోలీసులు నిందితుడిని ఆస్పత్రికి తరలించగా, బాధితుడు అప్పటికే మరణించాడని అక్కడి వైద్యులు తేల్చిచెప్పారు.

## తహసిల్దార్ ని కలిసిన జనసేన నాయకులు

**టీ మీడియా, అక్టోబర్ 7, మహానంది:**



మహానంది తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రమాదేవిని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య ఆధ్వర్యంలో జనసేన నాయకులు కలిశారు. సోమవారం తహసిల్దార్ ను శాలువాతో సన్మానించి, మొక్కను , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున,మహేష్, చక్ర పాణి, మిద్దె శివ, సుంకరి లక్ష్మీనారాయణ, వెంకటేష్, సూరేష్ గౌడ్, భొనాసి ప్రసాద్, హరి, ప్రసాద్, వేణు, శ్రీను దుర్గ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో ఎమ్మెల్యే దంపతులు

**టీ మీడియా, అక్టోబర్7,దేవరకద్ర :**



నియోజకవర్గం కొత్తకోట ,చిన్నచింతకుంట కేంద్రంలో దుర్గమాత నవరాత్రుల సందర్భంగా శ్రీ.శ్రీ.శ్రీ కన్యక పరమేశ్వరి మాత దేవాలయంలో శివాలయాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో సతీసమేతంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి దంపతులు.

## ఆసుపత్రిలోని సమస్యలపై కలెక్టర్‌కి ఫిర్యాదు

**టీ మీడియా, అక్టోబర్ 7, వనపర్తి బ్యూరో :**



ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నర్సింగాయ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి లోని సమస్యపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన దయానంద్ ముదిరాజ్. ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలతో డబ్బులు వసూల్ చేసే వారిని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని గుర్తించి చర్యలు చేపట్టాలని కోరారు.ప్రభుత్వ హాస్పిటల్ లో ఎలాంటి నగదు వసూలు కార్యమాలు జరగట్లేదు స్వయంగా మీమే పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.అలాంటి ఘటనలు జరిగిన మా ద్ర ృష్టి కి వచ్చిన శాఖ పరమైన చర్యలు చెప్పడతామనిప్రభుత్వ హాస్పిటల్ లో రోగులతో కేర్ టెకర్స్ తో మర్యాదపూర్వక%శీ%గా సిబ్బంది వ్యవహరి%శీ%చాలని సమందిత అధికారులు తెలియజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో విద్యకు, వైద్యానికి ప్రముఖ స్థానం కల్పించుటకు ప్రతి ఒక్కరూ వారి భాద్యత గా వ్యవహరించాలని కోరారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిరసన

• కేసీఆర్ చిత్రపటానికి వినతి పత్రం



**టీ మీడియా అక్టోబర్ 7,గజ్వేల్:**
మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ లో సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ లు కాంగ్రెస్ నేతలతో కలిసి వినూత్నంగా నిరసన చేపట్టారు. వారు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి ర్యాలీగా చేరుకొని క్యాంపు కార్యాలయం గోడకు వినతి పత్రాన్ని అతికించి, లోపల కేసీఆర్ చిత్రపటానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ%"%. గత పది నెలలుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ నిలిచిపోయిందన్నారు. అలాగే నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించలేదన్నారు. గజ్వేల్ నియోజకవర్గ పేద ప్రజలకు అందాల్సిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మీరు సమయం కేటాయించని కారణంగా పంపిణీ ప్రక్రియ నిలిచిపోయిందని, దీంతో పేద ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. అధికారులు సైతం మీ అనుమతి లేనిదే పంపిణీ కార్యక్రమం కుదరదని పేర్కొంటున్నారన్నారు. స్థానిక ప్రజలు మీపై నమ్మకంతో గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. గజ్వేల్ ప్రజలు తమ సమస్యలు, కష్టాలను పరిష్కరిస్తారనే భావంతో ఉండగా, మీరు గెలిచినప్పటి నుండి అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు. అలాగే మీ క్యాంపు ఆఫీసు కూడా మీకోసం ఎదురు చూస్తోందన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి ఈ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారంతో పాటు అసంపూర్తి దశలో ఉన్న బస్టాండ్ నిర్మాణం, రింగ్ రోడ్డు తదితర పనులు త్వరితగతిన పూర్తి చేయించాలని కోరారు. అలాగే పేద ప్రజలకు లక్కీ డ్రా ద్వారా డబుల్ బెడ్రూమ్ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించినా ఇప్పటి వరకు వారికి అందించలేదన్నారు. ఈ అంశాలను ద ృష్టిలో పెట్టుకొని మీరు గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకొని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీతో పాటు పెండింగ్ పనులు పూర్తి చేయించాలని మనవి చేశారు.



## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

• ఎంపీడీవో మహబూబ్ దౌల

**టీ మీడియా, అక్టోబర్ 7, మహానంది:**
గ్రామాల అభివ ృద్ధికి పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని ఎంపీడీవో మహబూబ్ దౌల పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలంలోని గ్రామాల్లో నూతనంగాబాధ్యతలు చేపట్టిన పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో మహబూబ్ దౌల,ఈవోఆర్డీ నాగేంద్రుడు లను ఎంపీడీవో కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్, పంచాయతీ కార్యదర్శులు నాగ సంజీవరావు, భాస్కర్, మహమ్మద్ ఇరానీ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పాలకవర్గం ఏర్పాటుకు పచ్చ జెండా

**టీ మీడియా, అక్టోబర్ 7,దేవరకద్ర:**
మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండలం లోని కురుమూర్తి వెంకటేశ్వర స్వామి ఆలయ కార్యవర్గ ఏర్పాటుకు సంబంధించిన జీవో ఉత్తర్వులు జారీ అయినట్టు తెలిసింది . పాలకవర్గం ఏర్పాటలో గౌని గోవర్ధన్ రెడ్డి ఏ భారతి, నెల్లి ప్రభాకర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి బి శేఖర్ భాస్కరాచారి ,నాగరాజు ,ఎం రాఘవేంద్ర ,కమలాకర్ గౌని రాము ,వన్నాడ గోపాల్ ఏ చక్రవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్లు ఎం.రాములతోపాటు ఎక్స్ అఫీషియల్ సభ్యునిగా ఎన్ వెంకటయ్యను నియమిస్తూ జీవో జారీ చేసింది త్వరలో కురుమూర్తి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పాలకవర్గం త్వరలోనే కొలువుతీరినట్టు తెలిపారు ఇందుకు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సామాన్య కార్యకర్తలకు విలువ ఇచ్చారని కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వాళ్లకు ఒక్ స్థాయి కల్పించినందుకు ఇందుకుగాను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డీ కు ధన్యవాదాలు తెలిపారు.



## సంఘ రమేష్, అరుణ ఆధ్వర్యంలో చీరల పంపిణి

**టీ మీడియా అక్టోబర్ 7:ఎండపల్లి,**
మండలం రాజారాంపల్లి గ్రామంలో ని పాత హనుమాన్ గుడివద్ద దేవి నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా గ్రామ నాయకులు వ్యాపారవేత్త సంఘ రమేష్ అరుణ దంపతుల ఆధ్వర్యంలో సోమవారం అమ్మవారి సన్నిధిలో సుమారు వెయ్యి మంది మహిళలకు చీరలు,పసుపు కుంకుమలు,గాజులు, అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని అమ్మవారి పూజలు అందుకున్నారు. తదానంతరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్న ప్రసాదం కార్యక్రమమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ రమేష్ మాట్లాడుతూ. దేవి నవరాత్రుల సందర్భంగా దుర్గా దేవి ఆశీర్వచనంతో నావంతుగా అమ్మవారి స్వరూపులయినా మహిళా మణులకు అమ్మవారి అలంకరణ చీరలు పసపు కుంకుమ లు భరనీలు అందించడం చాల సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీర్వదాలు అందరికి ఉండాలని గ్రామ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలొ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలందర్ రెడ్డి,గాజుల విజయ్,రమేష్,నాయకులు కార్యకర్తలు, ఆలయ కమిటి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## స్కందమాత దుర్గాగా శ్రీ కామేశ్వరి అమ్మవారు

**టీ మీడియా, అక్టోబర్ 7, మహానంది:**
మహానంది క్షేత్రంలో దసరా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు సోమవారం గజవాహనంపై స్కందమాత దుర్గ స్వరూపంలో శ్రీ కామేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. క్షేత్రంలో ఆలయ అధికారులు ఉభయ దాతలచే వేదపండితులు, ధాతలచే గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుద్ర, చండీ హెూమాలు నిర్వహించారు. అనంతరం పూరా?హుతి, కూష్మాండ బలి సమర్పించారు. సాయంకాలం సహస్ర దీప అలంకరణ అనంతరం గజవాహనంపై స్కందమాత దుర్గ స్వరూపంలో శ్రీ కామేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కూష్మాండదుర్గ అలంకారంలో కొలువు దీరిన శ్రీకామేశ్వరి అమ్మవారు గ్రామోత్సవంగా ఆలయ పురవీదుల గుండా భక్తుల శివనామ స్మరణతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, దాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీలో చేరనున్న తీగల కృష్ణా రెడ్డి

**టీ మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్ :**



హైదరాబాద్ నగర మాజీ మేయర్ తీగల క ృషా?రెడ్డి మళ్లీ సొంతగూటికి చేరుకోనున్నారు. తెలుగు దేశం పార్టీలో చేరేందుకు తీగల సిద్ధమయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఏపీ సీఎం చంద్రబాబుతో తీగల క ృషా?రెడ్డి భేటీ అయ్యారు. చంద్రబాబుతో భేటీ అనంతరం తీగల క ృషా?రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం చంద్రబాబు ఏపీకి ముఖ్యమంత్రి కావడం మాకు సంతోషాన్ని ఇచ్చింది. మళ్లీ ఎన్టీ రామారావు పాలన రావాలి. హైదరాబాద్ నగరం చంద్రబాబు వల్లే అభివ ృద్ధి చెందింది. సైబరాబాద్ సిటీని తీసుకొచ్చింది చంద్రబాబే అని తెలిపారు. నన్ను మేయర్‌గా చేశారు. తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తాం. చాలా మంది తెలుగు దేశం అభిమానులు ఉన్నారు. అందరిని ఏకతాటిపైకి తీసుకొస్తాను. త్వరలోనే చంద్రబాబు మళ్లీ కలుద్దామని చెప్పారని తీగల క ృషా?రెడ్డి పేర్కొన్నారు. తీగల క ృషా?రెడ్డి వెంట మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కూడా ఉన్నారు. వీరిద్దరూ కూడా చంద్రబాబును కలిశారు. అయితే తన మనువరాలి పెళ్లి ఆహ్వాన పత్రిక ఇచ్చేందుకు చంద్రబాబును కలిశానని మల్లారెడ్డి తెలిపారు.

## వీధిలైట్ల ఏర్పాటు చేయడంలో విఫలం

• అడిషనల్ కలెక్టర్‌కి ఫిర్యాదు



**టీ మీడియా, అక్టోబర్ 7,వనపర్తి బ్యూరో:**
30వ వార్డు కాలనీవాసులులి గత ఆరు నెలల నుండి పట్టణంలో వీధిలైట్లను ఏర్పాటు చేయడంలో మున్సిపల్ కౌన్సిల్ ఘోరంగా విఫలమైందని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ 30 వార్డ్ కౌన్సిలర్ వాకిటి శ్రీధర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కు కాలనీ వాసులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఇటీవల నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ అధికార పక్షం ప్రజల సమస్యలను తీర్చడంలో కనీస మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంలో ద ృష్టి పెట్టడం లేదని కనీసం జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ స్పందించి అధికారుల చేత ప్రజా సమస్యలు తీర్చే విధంగా క ృషి చేయాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. గత ఆరు నెలల నుండి వనపర్తి మున్సిపాలిటీలో ఒకే ఒక్క ట్యూబ్లైట్ కూడా కొనలేని పరిస్థితి ఏర్పాటయిందని వీధిలైట్లు లేక పాముల బెదరటతో వీధి కుక్కల బెదదతోతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వారి ద ృష్టికి తెచ్చారు. స్థానిక 30 వార్డులోని న్యూటెన్ కాలనీ లో వీధిలైట్లు లేక రాత్రి పూట ఆకతాయిలా విక ృత చేష్టలకు ప్రజలు మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. గత మూడు సంవత్సరాల క్రితం 42వ బ్లాకు లోని 30వ వార్డులో గల న్యూటెన్ కాలనీలో సుమారు 12 ఎకరాల విస్తీర?ంలో 40 ఫీట్ల రోడ్ల వెడల్పుతో వెంచర్లు వేయడం జరిగింది. ఇప్పటివరకు ఆ రోడ్లపై వీధి దీపాలు లేక రాత్రిపూట యువత మత్తు పానీయాలు, గంజాయి సేవిస్తూ ప్రయాణికులకు భయభ్రాంతులను గురి చేస్తున్న సందదరేలో వనపర్తి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ 30వ వార్డు కౌన్సిలర్ అయినటువంటి వాకిటి శ్రీధర్ ఆధ్వర్యంలో కాలనీవాసులందరూ కలిసి అడిషనల్ కలెక్టర్ వనపర్తి కి ప్రజావాణిలో కనీసం వీధిదీపాలు ఏర్పాటు చేయాలని ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్ కి ఆదేశాలిస్తూ రాత్రి వేళల్లో పోలీసుల నిగా కూడా పెంచాలని ఎస్పీకి కూడా ఆ లెటర్ ను ఫార్వర్డ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జానయ్య, క ృషా? నాయక్ , విషు? గౌడ్, వెంకటేష, అజీమ్ పాషా, రాజ వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణులను సంరక్షించుకోవాలి

• ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**టీ మీడియా అక్టోబర్ 7,జన్నారం:**
వన్యప్రాణులను, అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని అటవీ డివిజన్ కార్యాలయం సమీపంలో రూ.54 లక్షలతో నిర్మించిన అటవీశాఖ నూతన సెక్షన్, బిట్ ఆఫీసర్స్ క్వార్టర్లను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. మండలంలోని కామనపల్లి,రోటిగూడ గ్రామాల్లో పల్లె దావఖాన నిర్మాణాలకు, కవ్వాల రామ్ నాయక్ తండ, పొనకల్, చింతగూడ, రోటిగూడ, తపాల్ పూర్ గ్రామాలలో సీసీరోడ్ల, మురికి నీటి కాలువల నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందదరేగా ఆయన మాట్లాడుతూ%"% పర్యావరణ సమతుల్యత ఉంటేనే వాతావరణంలో మార్పులు, చేర్పులు జరుగుతాయన్నారు. ప్రస్తుతం అడవులను నరకకూడదని, వన్యప్రాణులను హతమార్చకూడదని ఆయన తెలిపారు. మానవాళి మనుగడకు అడవులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. వాతావరణ సమతూల్యత దెబ్బతినడం వల్లనే ప్రస్తుత చలికాలంలో చాలా ఉడుకపోస్తుందని ఆయన తెలిపారు. అడవుల్లోని రోడ్ల అభివ ృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. అడవులకు నష్టం కలిగించే ఆదివాసులతో ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అవగాహన కల్పించాలని, అడవుల్లోని ఆదివాసులు చాలా అమాయకులని, వాళ్ళని హింసించకూడదని, నచ్చ చెప్పడం ద్వారానే పరిష్కార మార్గాలు లభిస్తాయని ఆయన తెలిపారు. వన్యప్రాణి సప్తహ కార్యక్రమాల సందదరేగా గెలుపొందిన వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా మెమోటోలు అందజేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యేకు రేంజర్ జ్ఞాపకం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ,ఎంపీడీఓ శశికళ, ఎంపీఓ జలంధర్ ,జన్నారం ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ వి.సుష్మారావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతి, సెక్షన్, బిట్ ఆఫీసర్లు ఎస్కె నహీద పర్వీన్, ఎస్.శ్రీనివాస్, రైమొద్దీన్, కాంగ్రెస్ పార్టీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, దసరా పండుగలకు 6304 ప్రత్యేక బస్సులు

• టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్



**టీ మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్ :**
సద్దుల బతుకమ్మ, దసరా పండుగలకు ప్రయాణిలను క్షేమంగా సొంతూళ్లకు చేర్చేందుకు సహకరించాలని పోలీసు, రవాణా శాఖ అధికారులను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ కోరారు. మహాలక్ష్మీ పథకం అమలు కారణంగా గత ఏడాది దసరాతో పోలిస్తే ఈ సారి ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గత ఏడాదితో పోలిస్తే అదనంగా 600 ప్రత్యేక బస్సులను నడపాలని నిర?యించినట్లుగా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 6304 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని అన్నారు. దసరా ఆపరేషన్స్‌పై హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో పోలీసు, రవాణా శాఖ అధికారులతో టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సమావేశమయ్యారు. దసరాకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులు, రద్దీ ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ఆర్టీసీ అధికారులకు వివరించారు. దసరా సందదరేగా హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఎల్బీనగర్, ఆరాంఘర్, కూకట్ పల్లి, గచ్చిబౌలి, బోయిన్ పల్లి, జగద్గిరిగుట్ట, సుచిత్ర, ఐఎస్ సదన్, బోరబండ, శంషాబాద్ లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుందని సజ్జనార్ తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని చెప్పారు. ప్రతి రద్దీ ప్రాంతం వద్ద పర్యవేక్షణ అధికారులను నియమించామన్నారు. ప్రయాణికుల రద్దీని బట్టి వారు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచుతారని తెలిపారు. ప్రయాణికులకు సమాచారం అందించేందుకు ప్రత్యేకంగా వాలంటీర్లనూ నియమించామని తెలిపారు.

ఐటీ కారిడార్ ఉద్యోగుల సౌకర్యార్థం గచ్చిబౌలి ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరు, తదితర ప్రాంతాలకు బస్సులను నడిపేలా ప్లాన్ చేసినట్లు సజ్జనార్ తెలిపారు. ముఖ్యంగా జేబీఎస్ నుంచి 1602, ఎల్బీనగర్ నుంచి 1193, ఉప్పల్ నుంచి 585, ఆరాంఘర్ నుంచి 451 అదనపు బస్సులను నడుపుతున్నట్లు పేర్కొన్నారు. తిరుగు ప్రయాణం రద్దీ ఎక్కువగా ఉండే ఈ నెల 13, 14 వ తేదీల్లోనూ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. బతుకమ్మ, దసరా ప్రత్యేక సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ ను సంస్థ అధికారిక వెబ్ సైట్ %ట్ప్రజూ:¶/స్త్రంతీఎఎబం.ఆఅ% లో చేసుకోవాలని కోరారు. దసరా స్పెషల్ సర్వీసులకు సంబంధించి పూర్తి సమాచారం కోసం టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని సూచించారు. ప్రయాణికులు సమయాన్ని వ ృథా చేసుకోకుండా బస్సుల కదలికలను గుర్తించేందుకు గమ్యం ట్రాకింగ్ యాప్‌ను వినియోగించుకోవాలన్నారు. పండుగలకు రద్దీ ఎక్కువగా ఉందని వైట్ నంబర్ ప్లేట్ గల ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి.. ఇబ్బందులు పడొద్దని ప్రజలకు సూచించారు.

## అధికారిక ఉత్సవంగా బతుకమ్మ

(మొదటిపేజీ తరువాయి...)

తెలంగాణీయులు గత కొంత కాలంగా తెలంగాణ బతుకమ్మకు ఖండాంతరాల్లో గుర్తింపు తెచ్చేందుకు క ృషి చేస్తున్నారు. తాజా గుర్తింపుతో వారి క ృషికి ఫలితం దక్కినెట్లైంది. గతంలో సైతం కొన్ని అమెరికా సంయుక్త రాష్ట్రాలు బతుకమ్మకు అధికారిక గుర్తింపునిచ్చాయి.

**నార్త్ కరోలినాలో బతుకమ్మ సంబరాలు**


అమెరికాలో నార్త్ కరోలినా లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తీరొక్క పూలతో %"% బతుకమ్మ పాటలతో తెలంగాణ సంప్రదాయం మురిసింది.. తెలంగాణ ఆడపడుచులు సంప్రదాయ వస్త్రాలు ధరించి పూలతో బతుకమ్మలను పూజించారు..

**స్కాట్ లాండ్ లోనూ..**

స్కాట్ లాండ్ లోని గ్లాస్గోలో నగరంలో బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానిక తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలు కొనసాగుతున్నాయి. డాక్టర్ పునీత్ బేడి, రష్మీ నాయక్, డాక్టర్ మమత వుసికెల , వినీల బత్తుల నేత ృత్వంలో ప్రతిరోజూ నవరాత్రి, బతుకమ్మలను జరుపుకుంటున్నారు.

## అలయ్...బలయ్ ఒక సాంస్కృతిక కార్యక్రమం

• బండారు దత్తాత్రేయ



**టీ మీడియా, అక్టోబర్ 7,హైదరాబాద్ :**
అలయ్ %--% బలయ్ ఒక సాంస్క ృతిక కార్యక్రమమని, అన్ని పార్టీలను ఒకే వేదికపైకి తీసుకొచ్చేదని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. దసరా పండుగ సందదరేగా బండారు దత్తాత్రేయ ప్రతి ఏటా నిర్వహించే అలయ్ %--% బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమానికి సంబంధించి సోమవారం మీడియాతో దత్తాత్రేయ మాట్లాడారు. ఈ నెల 13వ తేదీన నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించే అలయ్ %--% బలయ్ కార్యక్రమం ఏర్పాట్లపై కమిటీతో చర్చించి పలు సూచనలు చేసినట్లు చెప్పారు. అలయ్ బలయ్ రాజకీయ కార్యక్రమం కాదన్నారు. ఈ కార్యక్రమం 19వ వసంతంలోకి అడుగుపెడుగుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అన్ని పార్టీలను ఒక వేదికపైకి తీసుకురావడమే లక్ష్యంగా అలయ్ బలయ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. అలయ్ బలయ్ అనేది ఆత్మీయ సమ్మేళనం. తెలంగాణ సాంస్క ృతిక సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లను ప్రతిబింబించేదే అలయ్ బలయ్ అని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

## సమగ్ర సమాచారంతో హైడ్రా యాప్



**టీ మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్ :**
చెరువులకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు హైడ్రా కీలక నిర?యం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే నగరంలో చెరువుల పరిరక్షణపై లేక్ ప్రొటక్షన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల గుర్తించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, స్టేట్ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్, సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో సోమవారం హైడ్రా కమిషనర్ ,లేక్ ప్రొటక్షన్ కమిటీ ఛైర్మెన్ ఏవీ రంగనాథ్ సమీక్ష నిర్వహించారు. నగరంలో చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు, ప్రజావసరాలకు నిర్దేశించిన స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా.. నిరంతరం నిఘా పెట్టేందుకు హైడ్రా చర్యలు చేపట్టింది. ఆక్రమణలకు ఆస్కారం లేకుండా యాప్‌ను అందుబాటులోకి తీసుకు వస్తోంది హైడ్రా. ఎక్కడ ఆక్రమణలు జరుగుతున్నా యాప్ ద్వారా సమాచారం క్షణాల్లో హైడ్రాకు చేరేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ యాప్‌లోనే ప్రజలు ఫిర్యాదు చేసే అవకాశం, క్షేత్రస్థాయిలో అధికారుల పరిశీలన, చర్యల నమోదు ఉంటుంది. ఆక్రమణలకు గురైన చెరువులను పరిరక్షించడమే కాదు.. వాటికి పూర్వవైభవం తీసుకువచ్చే పనిలో హైడ్రా ఉంది. ఆక్రమణలు తొలగించిన చెరువుల్లో డెబ్రీస్‌ను పూర్తి స్థాయిలో తొలగించడం, మొదటి దశగా సున్నం చెరువు, అప్పాచెరువు, ఎర్రకుంట, కూకట్‌పల్లి నల్లచెరువుతో పనులు ప్రారంభించాలని నిర?యం తీసుకున్నారు. ఓఆర్ఆర్ పరిధిలో ఎన్ని చెరువులున్నాయి, ఎంత మేర ఆక్రమణలకు గురయ్యాయి లెక్కలు తేల్చాలంటూ అధికారులకు సూచించారు రంగనాథ్. చెరువుల ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు శాస్త్రీయ పద్ధతుల అనుసరించే అంశాలపై సమీక్ష నిర్వహించారు. గతంలో నిర్ధారించిన ఎఫ్‌టీఎల్ సరిగా లేని పక్షంలో వాటిని సవరించేందుకు చర్యలు చేపట్టనున్నారు. 45 ఏళ్ల డేటా ఆధారంగా చెరువుల ఎఫ్‌టీఎల్, మాగ్జిమమ్ వాటర్ స్ప్రెడ్ ఏరియా గుర్తించనున్నారు. ఇందుకు ఎన్ఆర్ఎస్ఏ, స్టేట్ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్, ఇరిగేషన్ విభాగాల డేటాతో సరిపోల్చి నిర?యం తీసుకోనున్నారు. విలేజ్ మ్యాప్స్, భూ వినియోగం సర్వే నంబర్లతో సహా సమచారం ఇచ్చే కాడాస్ట్రల్ మ్యాప్స్ , 45 ఏళ్లలో పూర్తి స్థాయిల చెరువు నీరు విస్తరించిన తీరుపై సమాచారం సేకరించనున్నారు. హిమాయత్ సాగర్‌తో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల గుర్తింపు ప్రారంభించి అదే విధానాన్ని అన్ని చెరువుల విషయంలో పాటించేందుకు చర్యలు చేపట్టనున్నారు. చెరువుల ఆక్రమణలపై 2018లో కాగ్ ఇచ్చిన నివేదిక పరిశీలించి, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చెరువులను గుర్తించేందుకు కసరత్తు ప్రారంభించారు. చెరువుల పరిరక్షణపై ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలపైనా సమీక్ష నిర్వహిస్తున్నారు.


## ఏసీబీ అధికారులకు చిక్కిన ఏఎస్ఐ




**టీ మీడియా, అక్టోబర్ 7, మేడ్చల్ :**
మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ మధుసూదన్ ఏసీబీ ట్రాప్ లో పడ్డారు. వివరాల ప్రకారం సోమవారం మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ మధుసూదన్ ఒక కేసుకు సంబంధించి స్టేషన్ బెయిల్ మంజూరి చేసే విషయంలో రూ.50 వేలు డిమాండ్ చేసినట్లు బాధితుడు వెల్లడించారు. ఈ నేపథ్యంలో స్టేషన్ బెయిల్ కోసం ఏఎస్ఐ మధుసూదన్ చేసిన డిమాండ్ విషయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. ప్రస్తుతం ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఏఎస్ఐ మధుసూదన్ ను ఏసీబీ అధికారులు విచారిస్తున్నట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు.

## దేవదేవుడి గరుడ సేవ

**టీ మీడియా, అక్టోబర్ 7, తిరుమల:**



సప్తగిరిధీశుడు శ్రీవేంకటేశ్వర స్వామి గరుడ సేవకు విస్త ృత స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల కొండపైకి పెద్ద సంఖ్యలో వాహనాలు రావడానికి వీల్లేదని స్పష్టం చేశారు. స్వామి గరుధ సేవకు ఏపీఎస్ ఆర్టీసీ 400కి పైగా బస్సులు ఏర్పాటు చేసిందని 3 వేల ట్రిప్పులు తిరుగుతాయన్నారు. గరుడ సేవకు వచ్చే భక్తుల భద్రతకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేశాం. 1200 మంది తిరుమల తిరుపతి విజిలెన్స్ సిబ్బంది విదుల్లో ఉంటారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పోలీసు విభాగం నుంచి 3,800 మంది విధుల్లో ఉన్నారు. వారిలో 1,500 మంది గరుడ సేవ కోసం పని చేస్తున్నారని వివరించారు.. తిరుమలలోని ప్రధాన కూడళ్లలో డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. తిరుమాడ వీధుల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా భక్తులంతా సంత ృప్తిగా గరుడసేవ వీక్షించేలా ఏర్పాట్లు చేశామని, వేలా మంది దర్శించుకునేలా క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. గురుడ సేవకు దాదాపు 3.50 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేశామని, ప్రధాన కూడళ్లలో అన్నప్రసాదం అందుబాటులో ఉంటుందన్నారు. భక్తులను గందరగోళానికి గురిచేసే విదంగా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈవో హెచ్చరించారు.